అనుదినం జనపక్షం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నిజామాబాద్-కామారెడ్డి

1

ఆదివారం 09 జులై 2023

మొక్కలు పంపిణీ

నవతెలంగాణ-సదాశివనగర్

మండలం లోని సజ్జానాయక్ తండాలో శనివారం ఇంటి ఇంటికి ఆరు మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సవిత మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని అన్నారు. హరితహారంలో భాగంగా మొక్కలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేందర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు పంపిణీ చేస్తున్న సర్పంచ్

విద్యుత్‌షాక్‌తో రైతు మృతి

నవతెలంగాణ-సిరికొండ



మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన రేకుపల్లి నడిపి గంగారాం(59) అనే రైతు శనివారం వ్యవసాయ పొలం వద్ద విద్యుత్ షాక్ తగిలి అక్కడిక్కడే మృతి చెందినట్లు ఎస్సై నర్సింలు తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం మధ్యాహ్నం సమయంలో తన స్వంత వ్యవసాయ పొలం వద్ద గడ్డి కొస్తుండగా ఒడ్డు పైన విద్యుత్ వైర్‌లు ఉన్న విషయం గమనించకుండా కోస్తుండటంతో.. కొడవలికి విద్యుత్ వైర్ తెగి షాక్ తగిలి అక్కడికక్కడే మృతిచెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోవడం సిగ్గుచేటు

- మల్టీపర్పస్ విధానం రద్దు చేసి జీవో ప్రకారం
- వేతనాలు అమలు చేసే వరకూ సమ్మె
- కొనసాగుతున్న జీపీ కార్మికుల నరవధిక సమ్మె

నవతెలంగాణ-భిక్కనూర్/రాజంపేట్/జుక్కల్

జీపీ కార్మికులు తమ న్యాయమైన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం ముందు ఉంచితే సమస్యలు పరిష్కరించకపోవడం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి షబ్బీర్ అలీ అన్నారు. జీపీ కార్మికులు చేపట్టిన సమ్మెకు షబ్బీర్‌అలీ శనివారం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల జీవితాలలో చెలగాటం ఆడుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని, జీపి కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. చాలీచాలని జీతాలతో జీవిస్తున్న జీపీ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం సమస్యలు పరిష్కరించి ఆదుకోవాలని లేనిచో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు మద్ది చంద్రకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమ్ రెడ్డి, ఎంపీటీసీ మోహన్ రెడ్డి, నాయకులు బల్యాల సుదర్శన్, లింగారెడ్డి, సురేష్, గ్రామపంచాయతీ రాష్ట్ర జేఏసీ నాయకులు యాదగిరి, మండల అధ్యక్షులు శ్యామ్, ఉపాధ్యక్షులు సిద్ధ రాములు, కార్యదర్శి స్వామి, నాగభూషణం, జీపీ కార్మికులు పాల్గొన్నారు.



రాజంపేట్‌లో ప్లకార్డులు ప్రదర్శిస్తూ సమ్మెలో కూర్చున్న జీపీ కార్మికులు



భిక్కనూర్‌లో మాజీ మంత్రికి వినతిపత్రం అందజేత

జీవో 60ను అమలు చేయాలి

రాజంపేట్ : జీపీ కార్మికుల కోసం ప్రభుత్వం ఇచ్చిన జీవో 60ని వెంటనే అమలు చేయాలని, తమ సమస్య ల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని కోరుతూ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో జీపీ కార్మికులు చేపట్టిన సమ్మె మూడో రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడుజంగం భద్రప్ప మాట్లాడుతూ... కార్మికుల వేతనాలు పెంచి ప్రమాద బీమా 10 లక్షల కట్టాలని పిఎఫ్, ఈఎస్ఐ, చట్టాలు వర్తింపజేయాలని మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలను పెంచాలని ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వేతనాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి సోపాన్, కార్యదర్శి గంగాధర్, కోశాధికారి రవి గౌడ్, వివిధ గ్రామాల పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



జుక్కల్‌లో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న సీఐటీయూ నాయకులు, కార్మికులు

మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి : సురేశ్‌గొండ

జుక్కల్ : మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి పాత విధానాన్నే కొనసాగించాలని సీఐటీయూ జిల్లా నాయకులు సురేష్ గొండ అన్నారు. శనివారం నాడు జుక్కల్ మండల కేంద్రంలో గ్రామాపంచాయతీ సఫాయి కార్మికులు సమ్మెలో భాగంగా అంబేద్కర్ విగ్రహనికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ గొండ మాట్లాడుతు జీపీ సఫాయి కార్మికులకు వేతనాలు 18 వేల రూపాయలు వేతనం ఇవ్వాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హమీని నెరవేర్చాలని, ఇన్సూరెన్స్ కల్పించాలని, జీవో యాబై ఒకటిని సవరించాలని, పెండింగ్‌లో ఉన్న నాలుగు నెలల వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

పరారీలో పెళ్లి కుటుంబీకులు

- బాల్య వివాహంపై స్పందించిన జిల్లా యంత్రాంగం

నవతెలంగాణ-నవీపేట్

అభం శుభం తెలియని 13 ఏండ్ల బాలికను 40 ఏండ్ల వ్యక్తి బాల్య వివాహం చేసుకున్న ఘటన నిజామాబాద్ జిల్లా నవీపేట్ మండలంలోని అబ్బాపూర్ (బి) తండాలో శుక్రవరం రాత్రి చోటుచేసుకుంది. దీనిపై స్పందించిన సీడీపీవో చైతన్యకుమార్ ఐసిడిఎస్ అధికారులతో కలిసి అబ్బాపూర్(బి) తండాలో శనివారం విచారణ చేపట్టారు. గ్రామానికి వెళ్ళగా పెళ్లి సంబంధికులు ఎవరూ లేకపోవడంతో గ్రామస్తులను విచారణ చేపట్టగా బాల్య వివాహం వాస్తవమేనని తెలుసుకొని స్థానిక కార్యదర్శి షేక్ హైమద్ తో కలిసి పోలీస్ స్టేషన్ లో పెళ్లికి సహకరించిన ఎంపీటీసీ భర్త శంకర్‌తో పాటు పెళ్లి పెద్దలపై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. పెళ్లి కుటుంబ సభ్యులు పరారీలో ఉన్నారు. పోలీసులు విచారణ చేపట్టి చట్టపరంగా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఆయన వెంట ఐసిడిఎస్ సూపర్వైజర్ భాగ్య లక్ష్మి, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది టీక్ సింగ్, ముజాహిద్, అంగన్వాడి శోభ తదితరులు ఉన్నారు.



పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తన్న అధికారులు

బాల్య వివాహాన్ని ప్రోత్సహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

- ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి సుజాత

నవతెలంగాణ-నవీపేట్

మండలంలోని అబ్బాపూర్ (బి) తండాలో బాల్యవివాహానికి ప్రోత్సహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి సుజాత డిమాండ్ చేశారు. బాల్య వివాహం జరిగిన ఘటనపై ఐసిడిఎస్ అధికారులతో వివరాలు తెలుసుకొని అనంతరం మీడియాతో మాట్లాడుతూ 13 ఏళ్ల బాలికను 45 సంవత్సరాల పకీరాబాదుకు చెందిన సాహెబ్ రావు అర్ధరాత్రి పూట పెళ్లి చేసుకోవడం పట్ల తీవ్రంగా మండిపడ్డారు. వివాహాన్ని అడ్డుకోవడానికి వెళ్లిన ఐసిడిఎస్, మద్దతుగా నిలబడ్డ వారిపై బెదిరింపు చర్యలకు పాల్పడడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. పెళ్లి కుమారుడు బాధితురాలి తండ్రికి 60 వేల రూపాయలు ఇచ్చినట్లు తెలుస్తోందని కన్న కూతురిని అమ్మకానికి పెట్టిన తండ్రిపై, పెళ్లి చేసిన పూజారిపై, సహకరించిన ఎంపిటిసి భర్తపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అనిత, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నాయక్ వాడి శ్రీనివాస్, దేవేందర్ సింగ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఐద్వా కార్యదర్శి సుజాత

ఇంటర్ విద్యార్థి సూసైడ్

- సప్లమెంటరీ పరీక్షలలో ఫెయిల్ కావడంతో ఉరేసుకొని బలవన్మరణం

నవతెలంగాణ-కంఠేశ్వర్

సప్లమెంటరీ పరీక్షల్లో ఒక సబ్జెక్టులో ఫెయిల్ కావడంతో తీవ్ర మనస్తాపానికి గురై ఇంటర్ విద్యార్థి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన నిజామాబాద్ నగరంలోని నాలుగోపోలీస్ స్టేషన్ పరిధిలో చంద్రానగర్‌లో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్ఐ సందీప్‌కుమార్, స్థానికుల వివరాల ప్రకారం.. చంద్రానగర్‌కు చెందిన బచ్చు సుమంత్ (17) నగరంలోని ఎస్ఆర్ జూనియర్ కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఫస్ట్ ఇయర్ పరీక్షల్లో ఫెయిల్ కావడంతో సప్లమెంటరీ పరీక్షలు రాశాడు. శుక్రవారం ఉదయం ఫలితాలు వెలువడగా.. ఇందులో ఒక సబ్జెక్టులో ఫెయిల్ కావడంతో తీవ్ర మనస్తాపానికి గురైయ్యాడు. తండ్రి బచ్చు సంతోష్ బతుకుదెరువు నిమిత్తం గల్ఫ్‌కు వెళ్లాడు. తల్లి స్రవంతి ఆరోగ్యం బాగాలేకపోవడంతో ఆస్పత్రికి వెళ్లింది. దీంతో ఎవరూ లేని సమయంలో ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలియగానే తండ్రి గల్ఫ్ నుంచి వచ్చాడు. తల్లిదండ్రుల రోదనలు స్థానికులను కలిచివేశాయి. తండ్రి బచ్చు సంతోష్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టినట్టు పోలీసులు తెలిపారు.



సుమంత్(ఫైల్)

శోకసంద్రంలో మిత్రులు, కాలనీవాసులు

అందరితో కలివిడిగా ఉండే సుమంత్ ఉరేసుకొని బలవన్మరణానికి పాల్పడటంతో కుటుంబీకులు, కాలనీవాసులు, తోటి మిత్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఆయనతో తమకున్న జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ రోధించడంతో అక్కడి వాతావరణం గంభీరంగా మారింది. కడచూపు కోసం వందలాది మంది తరలివచ్చారు.

రజకుల పట్ల ద్వేషం ఎందుకు?

- బీఆర్ఎస్ నాయకులు కమ్యూనిటీ హాల్ నిర్మిస్తామని నమ్మించి మోసంశారని మండిపాటు
- మూడు రోజుల పాటు రజక వృత్తి బంద్‌కు పిలుపు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

రజక కమ్యూనిటీ హల్ అని ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు నమ్మించి మోసం చేశారని రజక సంఘం నాయకులు వాపోయారు. శనివారం ముత్యాల పోచమ్మ ఆవరణలో సమావేశమై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి రజక సంఘం అధ్యక్షులు పర్వయ్య మాట్లాడుతూ ఎల్లారెడ్డిలో సోమవారం నుండి బుధవారం వరకు 3 రోజుల పాటు రజకుల వృత్తిని బంద్ చేస్తున్నట్టు తెలిపారు. రజకులను బిఆర్ఎస్ పార్టీ చిన్న చూపు చూడటాన్ని ఖండిస్తున్నా మన్నారు. ఎల్లారెడ్డి పరిది లోని సుమారు 30 కులాలకు కమ్యూనిటీ హల్ భవన నిర్మాణం కోసం 10 లక్షల చొప్పున కేటాయిస్తూ టెండర్ ఇచ్చారని, అందులో భాగంగానే కమ్యూనిటీ హల్ నిర్మాణం కోసం స్థలం లేని కులాలకు ఎమ్మెల్యే , ఛైర్మెన్ , కమిషనర్ కలిసి ప్రభుత్వ స్థలాలను కేటాయిస్తూ వారికి భూమి పూజ నిర్వహిం చినట్టు తెలిపారు. మరి రజకుల పట్ల ఇంత ద్వేషం ఎమ్మెల్యే ఎందుకు పెంచుకు న్నారో బహి రంగంగా తెలుపాల న్నారు.



మాట్లాడుతున్న రజక సంఘం ప్రతినిధులు

రజకులను ఇలా మోసా గించాలని ముఖ్యమంత్రి చెప్పారా అనే విషయం పై ఎమ్మెల్యే క్లారిటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కమ్యూనిటీ హల్ కోసం డిడి కట్టాలని అని రజకులచే వేల రూపా యలు కట్టించారన్నారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే సురేందర్, మున్సిపల్ చైర్మన్ రజకులకు వెంటనే కమ్యూనిటీ హల్ కోసం స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. సోమవారం నుండి బుధవారం వరకు 3 రోజుల బంద్ ప్రకటన చేస్తున్నామన్నారు. రజకుల ఆత్మ గౌరవం కోసం ఎల్లారెడ్డి అన్ని కుల సంఘాలు సహకరించాలని తెలిపారు. ఇకనైనా స్థలం కేటాయించనట్లైతే కార్యాచరణ రూపొందించి నియోజకవర్గ స్థాయిలో, జిల్లా స్థాయిలో ఆందోళనలు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, బాలయ్య దేవయ్య, సుంకి సాయిలు, శంకరయ్య , సాయి ప్రసాద్, స్వరూప, దుర్గవ్వ, నాగమణి, శివ, కిషన్, నర్సింలు, రజక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

పోడు పట్టాల పంపిణీలో అవకతవకలు

వినతిపత్రం ఇచ్చేందుకు వెళ్తే అరెస్టులా? : కాంగ్రెస్



మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-గాంధారి

గాంధారి మండల కేంద్రంలోని శనివారం పోడు పట్టాల పంపిణీ కార్యక్రమానికి జజాల సురేందర్ వస్తున్నారని కొంత మంది కాంగ్రెస్ కార్యర్తలతో గిరిజనుల పట్టాల పంపిణీలో అవకతవకలు జరిగాయని ఎమ్మెల్యే కీ వినతి పత్రం అందజేస్తయని కార్యక్రమానికి వెళ్లగా కొంత మంది బి ఆర్ యస్ కార్యకర్తలు కక్ష పూరితంగా కాంగ్రెస్ పార్టీ నాయకులను అరెస్టు చేయిచడం సరికాదని కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోడు పట్టాల విషయంలో అందరికీ న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రమేష్ పాటిల్, బండారి పరమేశ్, నీల రవి, శకరం నాయక్, మేడిపల్లి కిషన్, కృష్ణ, జువ్వాడి సంతోష్, శ్రవణ్, దేవిసింగ్, మోతీలాల్, దరసింగ్, శంకర్ రామ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

బెస్ట్ అవైలెబుల్ స్కూల్ స్కీం కింద దరఖాస్తులు ఆహ్వానం

నవతెలంగాణ-తాడ్వాయి

2023-24 విద్యాసంవత్సరానికి బెస్ట అవలెబుల్ స్కీం నందు డె స్కాలర్ లో ఇంగ్లీషు మీడియం నందు ప్రవేశం కొరకు సీట్లు అందుబాటులో ఉన్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి వెంకటేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 70 సీట్లు కలవని, 5వ తరగతిలో రెసిడెన్షియల్ ఇంగ్లీషు మీడియం నందు 72 సీట్లు కలవని ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. దరఖాస్తు ఫారాలు ఈ నెల 7వ తేదీ నుండి 15వ తేదీ వరకు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కార్యాలయంలో పొందవచ్చని పేర్కొన్నారు. 1వ తరగతిలో దరఖాస్తు చేసుకునే వారు 1-6-2017 నుండి 31-5-2018 మద్య జన్మించి ఉండాలని సూచించారు. బాల బాలికల తల్లిదండ్రులకు 2 లక్షల లోపు ఆదాయం, కులము సర్టిఫికేట్‌లను జత చేయాలని తెలిపారు. పూర్తి వివరాలకు కలెక్టర్ కార్యాలయం నందు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖా కార్యాలయంలో సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

చెరువులో మునిగి యువకుడు గల్లంతు

నవతెలంగాణ-సిరికొండ

మండలంలోని కొండూరు గ్రామ కొల్లూరు చెరువులో చేపల వేటకు వెళ్లిన తూము సుదర్శన్ (35) నీటిలో మునిగి గల్లంతు అయినట్టు ఎస్సై నర్సింలు తెలిపారు. గాలింపు చర్యలు చేపట్టినట్టు తెలిపారు.

ఉచితమంటే.. మోసమే

- సైబర్‌నేరాలపై పోలీస్ కళాబృందం అవగాహన



అవగాహన కల్పిస్తున్న పోలీసులు, పోలీస్ కళాబృందం

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన నిర్వహించారు. పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని గురుకుల పాఠశాల ఆవరణలో మరియు బస్టాండ్ ఆవరణలో స్థానిక ఎస్సై కోనరెడ్డి, కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ... ప్రజలు నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి ఉచితలకు ఆశతో మోసపోవద్దని ఈమెయిల్ లేదా మెసేజ్ లో సామాజిక మధ్య మాలలో ప్రకటన కనిపించిన జాగ్రత్త పడాలని సూచించారు. బ్యాంకులో ఎటువంటి అత్యవసర మార్గాన్ని సృష్టించి మిమ్మల్ని సైబర్ నేరగాళ్లు మోసగిస్తారని గుర్తించాలని అన్నారు. పాన్ కార్డును అప్డేట్ చేసుకోవడం కోసం క్రింది లింకును క్లిక్ చేయండి ఇలాంటి మెసేజ్‌లకు ఎవరు స్పందించకూడదని సూచించారు. సైబర్ నేరగాళ్లు తాత్కాలిక వెబ్ సోషల్ మీడియా పోస్టులు చాలాసార్లు నిజమైన వ్యాపార సంస్థలను పోలి ఉంటాయని ఇలాంటి విషయాలపై ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. కస్టమర్ కేర్ నెంబర్ గూగుల్ లో వెతక వద్దు, మీకు లాటరీలు తగిలినాయి అని మీకు లోన్స్ వస్తాయని తక్కువ ధరలకే ఆన్లైన్లో వస్తువులు వస్తాయని ఇలా అనేక రకాలుగా మోసాలు జరుగుతున్నాయని, కాబట్టి అపరిచిత వ్యక్తుల నుండి కాల్స్ వచ్చినప్పుడు వారి నుండి అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఆటోలలో ప్రయాణించినప్పుడు నెమ్మదిగా వెళ్లాలని పరిమితికి మించి ప్రయాణికులను నింపరాదని సూచించారు. సెల్ ఫోన్లు పోయినప్పుడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కోనారెడ్డి, ఏఎస్ఐ రాములు, కళాబృంద సిబ్బంది శేష రావు,సాయిలు, రవి, పోలీస్ సిబ్బంది సాయి శివ, అంజి పాల్గొన్నారు.

రోడ్లపై కేజ్‌వీల్స్ నడపొద్దు

నవతెలంగాణ-ముప్కాల్/ధర్పల్లి

తారు రోడ్లపై కేజీవీల్స్ నడపడం వల్ల రోడ్లు అద్వాన్నంగా తయారు అవుతున్నాయని కావున.. రోడ్లపై కేజ్‌వీల్స్ నడపొద్దని మండలంలోని రెంజర్ల సర్పంచ్ ఆకుల రాజారెడ్డి సూచించారు. శనివారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ట్రాక్టర్ యజమానులు నియమ నిబంధనలను పాటిస్తూ ట్రాక్టర్లను రోడ్లపై నడపాలని అన్నారు. రైతులకు అవసరం ఉన్న చోట వ్యవసాయ భూముల వద్ద కేజ్‌వీల్స్‌ను బిగించి పనులు చేసుకోవాలని సూచించారు. ప్రధాన రోడ్లపైన కేజీవీల్స్‌తో నడిస్తే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇట్టి విషయాన్ని ట్రాక్టర్ యజమానులు గ్రహించాలని కోరారు. గ్రామంలో ఎవరైనా ట్రాక్టర్ యజమానులు కేజీవీల్స్ తో రోడ్లపైకి వస్తే సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు.

కేజ్‌వీల్ ట్రాక్టర్ సీజ్ చేసిన ఎస్ఐ

ధర్పల్లి : వర్షాకాలం దృశ్య తమ తమ వ్యవసాయానికి అవసరము ఉన్న సందర్భంలో కేజ్ వీల్ ట్రాక్టర్లకు రోడ్డుమార్గాన వెళ్లే సందర్భంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పలు మార్లు విజ్ఞప్తి చేసినప్పటికి కొందరిలో మార్పు రావడం లేదని ధర్పల్లి ఎస్ఐ వంశీకృష్ణరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన శనివారం మండల పరిధిలోని, మైలారం గ్రామ శివారు రోడ్డు మీద ఎటువంటి జాగ్రత్తలు పాటించకుండా, కేజ్ వీల్స్ వేసుకొని ట్రాక్టర్‌ని నడుపుతూ, రోడ్డు డ్యామేజ్ కావడానికి కారణం అయిన వ్యక్తి మీద కేసు నమోదు చేసి ట్రాక్టర్‌ని సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించినట్టు తెలిపారు.



కేజ్‌వీల్ ట్రాక్టర్‌ను సీజ్ చేసిన పోలీసులు

మహిళల శక్తి వెలకట్టలేనిది

నవతెలంగాణ-కోటగిరి



మహిళల శక్తి వెలకట్టలేనిదని నిర్వాహకులు రామచందర్ అన్నారు. మండల కేంద్రంలో ఉమ్మడి మండలంలోని మహిళలు 45 రోజుల పాటు కుట్లు, అల్లికల శిక్షణ పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు రామచందర్ మాట్లాడుతూ.. మహిళల శక్తి వెలకట్టలేనిదని , వారు స్వసక్తితో పైకి రావడానికి 45 రోజులపాటు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. అర్హులైన వారికి సర్టిఫికెట్లు అందజేసి వారు ఆర్థికంగా బలోపేతం కావాలని కోరారు. కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ మనీ, హెల్త్ సూపర్వైజర్ కృష్ణవేణి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-డిచ్‌పల్లి



ఇందల్ వాయి మండలంలోని నల్ల వెల్లి గ్రామానికి చెందిన జంగం పెద్ద రాజయ్య భార్య వీర మని శుక్రవారం మృతిచెందారు. నల్లవెల్లి ఉప సర్పంచ్ బాబుశరత్ ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబానికి ఆర్థిక సహాయంగా 5,000 శనివారం అందజేశారు. కార్యక్రమంలో వార్డుసభ్యులు నీరడి మనోహర్, రవీందర్, ఎడ్ల శ్రీనివాస్, పిప్పెర రాజన్న, పిప్పెర మురళి, మూల్గు లింగం, గ్రామస్తులు పాల్గొన్నారు.

'ఊరు'కే పండగ

- నేడు నగరంలో ఊరపండుగ
- 88ఏండ్లుగా కొనసాగుతున్న ఆనవాయితీ
- ప్రత్యేకంగా గ్రామదేవతల ప్రతిమల తయారీ
- సర్వసమాజ్ ఆధ్వర్యంలో పండుగ ఏర్పాట్లు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

నగరంలో గత 88 సంవత్సరాల నుండి అన్ని కులసంఘాల వారు కలిసి కట్టుగా నిర్వహించే ఊరపండగ ఆనవాయితీగా నేటికీ నిర్వహిస్తున్నారు. సర్వసమాజ్ అధ్వర్యంలో నగర పెద్దల సమక్షంలో ఈపండుగ నిర్వహిస్తారు. ప్రతిఏటా గ్రామదేవతలను కర్రలతో ప్రత్యేకంగా తయారుచేస్తారు. వీటిని నగరంలోని అశోక్ వీధిలోని కొండెంగ హన్మండ్లు దగ్గర వడ్ల దాతిలో ప్రత్యేకంగా తయారు చేస్తున్నారు. ఊర పండుగ సందర్భంగా ఆషాడంలో వచ్చే పౌర్ణమి తరువాత మంగళవారం నరగంలోని బండారు పోయడం అనంతరం దేవతా విగ్రహాల తయారు చేయడం వాటిని ఒకే వంశీయులు చేయడం కొనసాగుతోంది. సర్వసమాజ్ అధ్వర్యంలో సరిని తయారుచేసి ఊరంగా చల్లుతూ దేవతా విగ్రహాలను ఊరేగిస్తారు.

1935నుండి ప్రారంభం..

గ్రామ దేవతలను వడ్రంగులు అశోక్ వీధిలోని కొండెంగ హన్మండ్లు దగ్గర వడ్ల దాతిలో 1935 నుండి వడ్ల దాతి స్థల యజమాని గంగారాం తండ్రి రాజన్న వారు కేటాయించిన స్థలంలోనే సంప్రదాయ బద్ధంగా నిబంధనలతో మామిడి చెట్టు కర్రతో గ్రామదేవతల ప్రతిమలను ఆషాడ మాసంలో పౌర్ణిమ తరువాత వచ్చే మంగళవారం రోజున నగరంలో బండారు పోస్తారు. ఆ రోజు నుండి కర్ర ప్రతిమలను మహాలక్ష్మి, ఐదు చేతుల పోచమ్మ, మత్తడి పోచమ్మ, పెద్దమ్మ తల్లి, అడెల్లి పోచమ్మ, పగడాలమ్మ, సార్గమ్మలు, దొరసాని (భోగం సాని), రాట్నం ప్రతిమలను వడ్రంగులు లక్ష్మణ చారి, ఏ.రవి, ఏ.శివ, ఏ.దెవేంధర్, ధర్మరాజు, ఏ.శ్రీనివాస్, గంగాధర్, కిరణ్, శ్యాంసుందర్ నియమ నిష్టతో ప్రతిమలను వంశ పారంపర్యంగా తయారు చేస్తున్నారు. నగరంలోని గ్రామదేవతల ప్రతిమలను వారి తండ్రుల, తాతల నుండి వారి వంశ పారంపర్యంగా చేస్తున్నారు. మహాలక్ష్మి ప్రతిమను అన్నల సతీష్, ఐదు చేతుల పోచమ్మ ప్రతిమను సుంకరి పవన్, మత్తడి పోచమ్మను అమృత రవి, పెద్దమ్మ తల్లిని కోర్వ రమేష్, ఆడెల్లి పోచమ్మ ను అన్నె అశోక్, పగుడాలమ్మను అన్నె సిద్దయ్య, సుధాకర్, సార్గమ్మలును ఎర్గం నడిపి చిన్న సాయిలు, దొరసాని, కొండలరాయుడు ప్రతిమలను గండ్ల బోజన్న రాట్నంను సత్తి, వంశీ లు ప్రతిమలను ఎత్తు కొని ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొంటారు.



చెక్కతో దేవతమూర్తులు తయారుచేస్తున్న పలువురు

సిర్నాపల్లి గడిలో సరి తయారీ

నగరంలోని గాజుల్‌పేట్, సిర్నాపల్లి గడిలో సరిని తయారు చేస్తారు. ఈ సరి (జొన్నగట్కుతో పసుపుగావు పట్టిన మేక పేగులను కలిపి) సామాగ్రిని రెండు చోట్ల నుండే నగర ప్రజలకు పంపిణీ చేస్తారు. ఈ సరి సామాగ్రి కోసం నగర ప్రజలు అందరూ పోటి పడి అందుకుంటారు. ఈ సరిని పంట పొలాల్లో, పశువుల కొట్టాల్లో, ఇండ్లపైన చల్లు కుంటారు. ఈ సరితో పాడి పశువులకు, మనుషలకు మంచి జరుగుతుందని వారి నమ్మకం.

ముందుగా వడ్ల దాతి నుండి సర్గమ్మలు, కొండల రాయుడు, దొరసాని (బోగంసాని) ప్రతిమలను ప్రొద్దున్నే ముందుగా ఈ ప్రతిమలను గడి ప్రాంతంలో ఉంచుతారు. తరువాత మహాలక్ష్మి, ఐదు చేతుల పోచమ్మ, మత్తడి పోచమ్మ, పెద్దమ్మ తల్లి, ఆడెల్లి పోచమ్మ, పగుడలమ్మ రాట్నం ప్రతిమలను ఖిల్లా దగ్గర తేలు మైసమ్మ, జగదాంబ స్థలంలో ఉదయం ప్రతిమలనుపెట్టి పూజలు చేసి ఊరేగింపు చేస్తారు. వారి ప్రతిమలను ఆ దేవస్థాన స్థలంలో ఏర్పాటు చేస్తారు.

10న అంగన్వాడీ డిమాండ్స్‌డేను జయప్రదం చేయండి :సీఐటీయూ

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఈనెల 10న దేశవ్యాప్తంగా అంగన్వాడీ ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం డిమాండ్స్ డే నిర్వహించాలని సిఐటియు గౌరవ అధ్యక్షులు రమేష్ బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని, అంగన్వాడీ టీచర్లకు నెలకు కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని, ఆయాలకు 19వేలు చెల్లించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని పేర్కొన్నారు. పది సంవత్సరాలుగా బకాయి ఉన్న టిఏ, డీఏలను చెల్లించాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం టీచర్లకు, ఆయాలకు గ్రాట్యూటీ, రిటైర్డ్ అనంతరం వేతనంలో సగం నెలనెలా పెన్షన్స్ సౌకర్యాన్ని కల్పించాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన వేతనాలను బకాయిల తో సహా చెల్లించాలని, పిల్లలకు , గర్భిణీలు బాలింతలకు అందించే పౌష్టిక ఆహారం మెనూ బిల్లు లను పెంచాలని, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ఇన్చార్జ్ అలవెన్స్ లను చెల్లించాలని తెలిపారు. చనిపోయిన కార్యకర్తలకు, ఆయాలకు మట్టి ఖర్చులకోసం 50 వేల రూపాయలు చెల్లించాలని, అదనపు పనులను ఉపసంహరించాలని, అంగన్వాడీ కార్యకర్తలకు పిఎఫ్. ఈఎస్ఐ సౌకర్యం, కార్మిక చట్టాల మార్పులను ఉపసంహరించుకోవాలని డిమాండ్‌తో చేపట్టే నిరసన కార్యక్రమంలో జిల్లాలోని అంగన్వాడీ టీచర్లు ఆయాలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే దేవగంగు, పి స్వర్ణ, కోశాధికారి చంద్రకళ, జిల్లా గౌరవాధ్యక్షులు ఏ రమేష్ బాబు తెలిపారు. స్థానిక రాజీవ్ గాంధీ ఆడిటోరియం నుండి జిల్లా కలెక్టరేట్ వరకు భారీ నిరసన ప్రదర్శన ఉంటుందని పేర్కొన్నారు.

కార్మికుల సమ్మె చట్టబద్ధమైనది



కోటగిరిలో...

నవతెలంగాణ-కోటగిరి/నవీపేట్

మండలకేంద్రంలో సమ్మె నిర్వహిస్తున్న పంచాయతీ కార్మికులకు సిఐటియు నాయకులు నన్నేసాబ్ సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సమ్మె చట్టబద్ధమైనదని, వారికి ఉద్యగ భద్రత కల్పించాలని, వారి డిమాండ్లను నెరవేర్చాలని అన్నారు. పంచాయతీ కార్మికులు ఎటువంటి ప్రలోభాలకు గురికావద్దని మన హక్కులు ప్రభుత్వం నెరవేర్చేదాక సమ్మె కొనసాగిద్దాం అని అన్నారు

నవీపేట్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సఫాయి కార్మికుల సేవలను గుర్తించి పర్మినెంట్ చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యేశాల గంగాధర్ అన్నారు. మండల కేంద్రంలో జీపీ కార్మికులు చేపట్టి నిరవధిక సమ్మెకు శనివారం సంఘీభావం తెలిపారు. కరోనా సమయంలో యావత్ భారతదేశం వారి సేవలను గుర్తించిందని, అటువంటి కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో నాయక్ వాడి శ్రీనివాస్, మేకల ఆంజనేయులు, పోశెట్టి, సాయిబాబా, ఎర్రన్న తదితరులు పాల్గొన్నారు.

మాదిగ సంఘం మండల కమిటీ ఏకగ్రీవం



ఎన్నికైన కమిటీ సభ్యులు

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని మాదిగ సంఘం సభ్యులు మండల కమిటీని ఏకగ్రీవంగా శనివారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల గౌరవ అధ్యక్షులు చిన్నారెడ్డి(మెట్‌పల్లి), అధ్యక్షులు దార్గల సాయిలు(మాక్లూర్), ఉపాధ్యక్షులు తెడ్డు శేఖర్(మామిడిపల్లి), బాబు(మాణిక్ బండారు), గంగాధర్(మాందాపూర్), చిరంజీవి(ఓడ్యాట్‌పల్లి), ప్రధాన కార్యదర్శి సరికెల సురేష్(గొట్టుముకుల), ఉల్లెంగ లక్ష్మణ్ (బోర్గం (కే), సహాయ కార్యదర్శి నవీన్(గుత్ప), క్యాషియర్ పెండ అనిల్(మామిడిపల్లి), సభ్యులు దర్గళ సాయిలు, సురేష్, శ్రీను, చిన్నారెడ్డి, రమేష్, దుర్గయ్య, భాస్కర్, అక్కంపల్లి లక్ష్మణ్‌ను సభ్యులుగా ఎన్నుకున్నారు. మాదిగల ఉన్నతికి కృషి చేస్తామని తెలిపారు.

అడవి బిడ్డలకు అండదండా.. సీఎం కేసీఆర్

నవతెలంగాణ-నిజామాబాద్‌రూరల్

దేశంలో ఎక్కడా లేనివిధంగా పోడు భూములకు పట్టాలు అందజేసి గిరిజనుల దశాబ్దాల కల నెరవేరిందని, సీఎం కేసీఆర్ పాలనలోనే గిరిజనులకు న్యాయం జరిగిందని రూరల్ ఎమ్మెల్యే ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు.

నిజామాబాద్ రూరల్ మండలంలోని మల్కాపూర్ తండా, గాంధీనగర్, చక్రధర్ తాండ, మల్లారం, ధర్మారం తండాలో 138 మంది లబ్దిదారులకు గాను 115.27 ఎకరాలకు పోడు పట్టాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ.. నిజామాబాద్ రూరల్ నియోజవకర్గంలో మొత్తం మూడు వేల మంది గిరిజనులకుగాను దాదాపు 1700 ఎకరాల పోడు భూములను పంపిణీ చేశారని తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేసిన గ్రామపంచాయతీల్లో నూతన భవనాల నిర్మాణానికి రూ.20లక్షల చొప్పున నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. గిరిజల రిజర్వేషన్‌ను 10 శాతానికి పెంచిన మహనీయుడు సీఎం కేసీఆర్ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ, రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వీజీ గంగాధర్ గౌడ్ డీసీఎంఎస్ చైర్మన్ సాంబారి మోహన్ , స్థానిక ఎంపీపీ అనూష ప్రేమ్ నాయక్, జెడ్పిటిసి సుమలత గోపాల్ రెడ్డి , మండల పార్టీ అధ్యక్షులు మధుకర్ రావు, మండల వైస్ ప్రెసిడెంట్ అన్నం సాయిలు, నూడా ముష్క సంతోష్, సర్పంచుల పోరం అధ్యక్షులు అశోక్ గారు, స్థానిక సర్పంచ్ కేతవస్ హరిదాస్, గ్రామ గుడి చైర్మన్ ముని, యూత్ నాయకులు పవన్, గోపాల్, మైనార్టీ కో ఆప్షన్ నెంబర్స్, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్లు, ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్లు డైరెక్టర్లు, బంజారా సోదరి సోదరీమణులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



పోడుపట్టాలు అందజేస్తున్న ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

వినూత్న పోటీలతో విద్యార్థుల్లో సృజనాత్మకత

- హెూవర్డ్స్ హైస్కూల్లో వంటల పోటీలు



బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రావు

నవతెలంగాణ-నిజామాబాద్

స్థానిక న్యాల్‌కల్ రోడ్‌లో రోటరీ నగర్ నందుగల హెూవార్డ్ హైస్కూల్లో విద్యార్థులకు కుకరి పోటీలు (వంటల పోటీలు) శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ.. విద్యార్థుల్లో సృజనాత్మకత చురుకుదనం వంటివి జాగ్రత్తగా గమనిస్తూ పోటీ తత్వాన్ని పెంచుతూ వినూత్న కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, దీనివల్ల వారి మనోశక్తి, ఏకాగ్రత ఆత్మస్థైర్యం వంటివి బలపడతాయని అన్నారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా సుజాత, సరిత వ్యవహరించారు. రుచి, అలంకరణ, వాడిన పదార్థాల ఆధారంగా విజేతలను నిర్ణయించారు. విద్యార్థులు అధిక సంఖ్యలో ఆసక్తిగా ఆనందంగా పాల్గొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు అభినందిస్తూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించినందుకు మేనేజ్మెంట్ టివిఆర్ మూర్తి, డాక్టర్ టీఎస్ శశికళకి ధన్యవాదాలు తెలిపారు. ఉపాధ్యాయులు, సిబ్బంది సహకారంతో కార్యక్రమం ఏర్పాటు చేశారు.

అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్‌పార్టీయే

- మాజీ ఎమ్మెల్యే అరికెల నర్సారెడ్డి

నవతెలంగాణ-ధర్పల్లి

రానున్న ఎన్నికల్లో దేశంలో, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీనే అని మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరి మొట్టమొదటగా మండల కేంద్రానికి శనివారం వచ్చిన సందర్భంగా మండల కార్యకర్తలు ఆయనకు ఘనంగా స్వగతం పలికారు.మొదటగా మండల పార్టీ కార్యాలయంలో వైఎస్ఆర్ చిత్రపటానికి పూల మల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని అందించిన పార్టీ కాంగ్రెస్ పార్టీనే అని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి నోచుకోలేదని అన్నారు. ఇప్పుడున్న అభివృద్ధి అంత గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి తప్ప కొత్తగా కేసీఆర్ చేసిందేమి లేదని తెలిపారు. కమిషన్లు వచ్చే పనులు తప్ప మరొక పని కేసీఆర్ ప్రభుత్వం చేయలేదని విమర్శించారు. కాళేశ్వరం నీళ్లు వచ్చాయని రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. ఇక కేసీఆర్ జిమ్మిక్కులను రాష్ట్ర ప్రజలు నమ్మరని టీఆర్ఎస్ పేరు మార్చిన బిఆర్ఎస్‌కు తెలంగాణాలో నూకలు చెల్లాయని తెలిపారు. కేవలం పింఛన్లు, రైతు బంధు అంటూ ప్రజలను మభ్యపెట్టే పనిలో ఉన్న కేసీఆర్‌కు ప్రజలెవరూ నమ్మే పరిస్థుతుల్లో లేరని అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వంలో ఎవ్వరు ఉన్న పథకాలు ప్రజలకు అందుతాయని తెలిపారు. ప్రజా ప్రతినిధులకు కనీస గౌరవం ఇవ్వకుండా పెద్దరికం చెలాయిస్తున్నారని అన్నారు. మండల కేంద్రములో ఊర చెరువు అభివృద్ధి, వంద పడకల ఆసుపత్రి అన్నారు.. కేవలం ఎన్నికల లాబీ కొరకేనని ఆర్భాటాలకు పోయి పాలాభిషేకాలు చేపించుకున్నారని ప్రజలు అన్ని గమనిస్తున్నారని తెలిపారు.బీజేపీ నాయకులు మతరాజకీయాలు చేస్తూ పబ్బం గడుపుతున్నారని, ఇదేమి అని ప్రశిస్తే దేశం కోసం ధర్మం కోసమని అంటూ దాట వేస్తున్నారని విరుచుకు పడ్డారు. కాంగ్రెస్ పార్టీ వస్తేనే తాము బాగుపడతామని ప్రజలు గ్రహించారని, కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారని తెలిపారు.

ఇందులోభాగంగానే కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చినట్లు గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అన్ని స్థానాలను కైవసం చేసుకోనున్నారని అన్నారు. సమావేశంలో మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజ్, పార్టీ నాయకులు చెలిమెల నర్సయ్య, మహేందర్, బాల నర్సయ్య మిట్టపల్లి గంగారెడ్డి, లాల్ సింగ్, శ్రీధర్ గౌడ్, అబ్దుల్ హమీద్, కుమ్మరి గుండయ్య సుభాష్ రెడ్డి, జాన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



వైఎస్ఆర్‌కు నివాళ్లు అర్పిస్తున్న నాయకులు

స్నేహ సొసైటీలో జన్మదిన వేడుకలు



కేక్‌కట్‌చేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ నగరరమారుతి నగర్‌లోగల స్నేహ సొసైటి ఫర్ రూరల్ రీకన్‌స్ట్రక్షన్ వారి మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాలలో తన్నీరు గోపాల కృష్ణ జన్మదినం సందర్భంగా ఆయన తల్లి దండ్రులు సుబ్బారావు, రాజ్యలక్ష్మీలు దివ్యాంగుల మధ్య కేక్ కట్ చేసి శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంనికి ముఖ్య అతిథిగా లయన్స్‌క్లబ్ ఆఫ్ బోధన్, అయ్యప్ప సేవా అధ్యక్షురాలు ఎల్ఎన్ కొత్తపల్లి జీవిత, కోశాధికారి సూరా బత్తుని, అంథోని మేరి, డిస్ట్రిక్ సెక్రటరీ సూరాబత్తుని శ్రీనివాసరావ్, లయన్స్ క్లబ్ సభ్యులు మంజూష, మమత, రామాదేవి దశరథులు పాల్గొన్నారు. కార్యక్రమంలో స్నేహ సొసైటీ ప్రిన్సిపల్ యస్. జ్యోతి, వైస్. ప్రిన్సిపాల్ రాజేశ్వరి, మానసిక వికలాంగ విద్యార్థులు, అంధ విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు దివ్యాంగులకు అన్నదానం నిర్వహించారు.

సంక్షేమ పథకాలు తెచ్చిన ఘనత వైఎస్ఆర్‌దే

- కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో వైఎస్ఆర్‌కు ఘన నివాళి

నవతెలంగాణ-విలేకరులు

జక్రాన్‌పల్లి: మండలంలోని గన్యాతండాలో యువజన విభాగం అధ్యక్షులు సొప్పరి వినోద్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

కంఠేశ్వర్: కాంగ్రెస్ భవన్‌లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. రాజశేఖర్ రెడ్డికి జిల్లాకు అవినాభావ సంబంధాలు ఉన్నాయని, విద్య, వైద్య ,సాగునీటి రంగంలో ఎన్నో మార్పులు తీసుకొచ్చిన వ్యక్తి రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే గుత్ప అల్లి సాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ గాని, చౌట్పల్లి హనుమంత్ రెడ్డి ఇరిగేషన్, తెలంగాణ యూనివర్సిటీ, ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మించిన వ్యక్తి అని ఆయన అన్నారు. రాజశేఖర్‌రెడ్డి దేశంలోనే తొలిసారిగా 200 రూపాయల పెన్షన్లు ఇచ్చారని, కార్పొరేట్ హాస్పిటల్ లో పేద ప్రజల వైద్యం కొరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచిత వైద్యం అందించి రెండు లక్షల రూపాయల వరకు ప్రభుత్వమే చెల్లించే విధంగా గొప్ప పథకాన్ని తీసుకువచ్చారని ఆయన అన్నారు. మహిళలకు డ్వాక్రా గ్రూపులలో పావుల వడ్డీకి 10 లక్షల వరకు రుణాలు ఇచ్చి తిరిగి చెల్లించిన తర్వాత వారు చెల్లించిన వడ్డీని తిరిగి వారికే ఇచ్చి మహిళల అభ్యున్నతికి తోడ్పడ్డ వ్యక్తి అని అన్నారు. ఇప్పుడున్న ప్రభుత్వం ఎనిమిది సంవత్సరాలు గడుస్తున్న మహిళలు చెల్లించిన రుణాల వడ్డీని తిరిగి ఇవ్వడం లేదని తెలిపారు. రైతులకు ఉచిత విద్యుత్, పేదలకు ఇందిరమ్మ ఇల్లు, ఉచిత అంబులెన్స్ ,రెండు రూపాయలకే కిలో రేషన్ బియ్యం లాంటి ఎన్నో పథకాల ద్వారా పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అందించారని అన్నారు. ఈ సందర్భంగా తాహెర్‌బిన్ హందాన్ మాట్లాడుతూ.. రాజశేఖర్ రెడ్డి 1475 కిలోమీటర్లు పాదయాత్ర చేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ముప్పాగంగారెడ్డి ,మాజీ బీసీ సెల్ అధ్యక్షులు శేఖర్ గౌడ్, జిల్లా ఎన్ఎస్యుఐ అధ్యక్షులు వేణురాజ్, జిల్లా ఓబీసీ అధ్యక్షులు నరేందర్ గౌడ్ ,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగం, జిల్లా సేవాదళ్ సంతోష్ ,పీసీసీ డెలికేట్ ఈసా, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రామకృష్ణ, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు పూల ఉష, పద్మ, పాల్గొన్నారు.

ఆర్మూర్ : ఆలూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముక్కెర విజయ్ ఆధ్వర్యంలో మానాల మోహన్ రెడ్డి టీపీసీసీ ఉపాధ్యక్షులు తాహెర్‌బిన్ హందాన్ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు అన్వేష్ రెడ్డి పాల్గొని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయం వద్ద పార్టీ మండల అధ్యక్షుడు సుంకేట రవి ఆధ్వర్యంలో రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. టిపిసిసి అధికార ప్రతినిధి బాస వేణుగోపాల్ యాదవ్ మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం హాయంలో చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడ్డాయని అన్నారు.

ముప్కాల్: మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. రెంజర్ల గ్రామంలో సైతం కాంగ్రెస్ పార్టీ నాయకులు వైఎస్సార్ జయంతి వేడుకలను చేశారు.

డిచ్‌పల్లి: డిచ్ పల్లి మండల కేంద్రంలోని ఘన్‌పూర్ గ్రామంలోని సిఎస్సి ఆస్పత్రిలో నిర్వహించిన పండ్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ డాక్టర్ ఆర్. భూపతిరెడ్డి పాల్గొని ఆసుపత్రి లోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం వైద్యులతో సిబ్బంది, ఆసుపత్రికి వచ్చే రోగులు,తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు.



కంఠేశ్వర్: నివాళ్లు అర్పిస్తున్న నాయకులు



ముప్కాల్ : రెంజర్లలో..



కమ్మర్‌పల్లిలో..



జక్రాన్‌పల్లిలో..

నవతెలంగాణ
కామారెడ్డి
3
ఆదివారం 09 జులై 2023

మండల అధ్యక్షులకు నియామక పత్రాలు అందజేత

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కైలాష్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం ఎల్లారెడ్డి నియోజకవర్గ మండల అధ్యక్షులకు మండల అధ్యక్ష నియామక పత్రాలు అందాచేశారు. ఎల్లారెడ్డి మండలం అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, లింగంపేట్ మండల అధ్యక్షుడు చందు, నాగిరెడ్డి పెట్ మండల అధ్యక్షుడు ధనుంజయ్, గాంధారి మండల అధ్యక్షుడు మోహన్ నాయక్, తాడ్వాయి మండల అధ్యక్షుడు స్వామి రెడ్డి ,సదాశివ నగర్ మండల అధ్యక్షుడు సంతోష్ పాటిల్, ఎల్లారెడ్డి పట్టణ అధ్యక్షులు హఫీజ్, రామ రెడ్డి మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి నియమకాపత్రాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు మహమ్మద్ అలీ షబ్బీర్, ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-పిట్లం

మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైయస్సార్ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైయస్సార్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందాయని కొని యాడారు. ఆయన లేని లోటు కాంగ్రెస్ పార్టీకి కొట్టొచ్చినట్లు కనబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సూరథ్ వంత్ రెడ్డి , నిలబోయిన ప్రవీణ్ , బుర్రం బాల్రాజ్ , పండరి ,రాజు , రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

దర్జీ సంఘం కమ్యూనిటీ భవనానికి భూమి పూజ


భూమిపూజ చేస్తున్న మున్సిపల్ చైర్మన్

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి పట్టణం లోని దర్జీ సంఘం కమ్యూనిటీ హాల్ భవనం కోసం శనివారం మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ కస్తూరిబా పాఠశాల వెనకాల భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న భవనాన్ని తొందరగా నిర్మాణం చేపట్టుకోవాలని సూచించారు. స్థానిక ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఈ కమ్యూనిటీ హాల్ 10 లక్షల రూపాయలు మంజూరు చేశారని తెలిపారు. ఈ సందర్భంగా దర్జీ సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నీలకంఠం, ఎంపీటీసీ సంతోష్, దర్జీ సంఘం సభ్యులు, రాచర్ల, సంతోష్ కుమార్,

జంగం సంఘ డివిజన్ అధ్యక్షుడిగా శంభు లింగం

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

మహమ్మద్‌నగర్‌లో శనివారం వీర శైవ లింగాయత్ సంఘ సభ్యులు సుమంగళి శక్తి పీఠం లో జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ స్వామి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎల్లారెడ్డి డివిజన్ అధ్యక్షుడిగా శంభు లింగం ని మరియు నాగిరెడ్డి పెట్ ,ఎల్లారెడ్డి అధ్యక్షుడిగా మల్లికార్జున్ స్వామి, లింగంపేట్ అధ్యక్షుడిగా జె రాజ్ కుమార్, జె శివ కుమార్‌ను జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నాగభూషణం, జిల్లా సలహాదారు సంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

సంఘాల అభివృద్ధి కోసం కృషి చేస్తా


విప్‌ను సన్మానిస్తున్న వివిధ కుల సంఘాల ప్రతినిధులు

నవతెలంగాణ-దోమకొండ

దోమకొండ మండలంలోని సంగమేశ్వర్, గొట్టిముక్కల, చింతామణి పల్లి, ముత్యంపేట్ గ్రామాలకు చెందిన వివిధ కుల సంఘాలకు కమ్యూనిటీ భవనాల నిర్మాణాలకు శనివారం ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 5 లక్షల రూపాయల ప్రొసిడింగులను అందజేశారు. విప్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందని, కామారెడ్డి నియోజకవర్గం లో కుల సంఘాల అభివృద్ధి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి తీగల తిరుమల గౌడ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంద్ర మధుసూదన్ రావు, వైస్ ఎంపీపీ పుట్ట బాపురెడ్డి, రైతుబంధు అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, వంగ లలిత తదితరులు పాల్గొన్నారు.

నేడు ఇంటికి చేరనున్న గల్ఫ్ బాధితుడి మృతదేహం

నవతెలంగాణ-రామారెడ్డి

ఆహారం లేక, ఆరోగ్యం క్షీణించి మస్కట్‌లో మండలంలోని ఉప్పల్వాయి గ్రామానికి చెందిన పురం సిద్ధిరాములు గత నెల 18వ తేదీనా మృతిచెందిన విషయం విధితమే. ఆయన మృతదేహం నేడు(ఆదివారం) స్వగ్రామానికి చేరనుంది. గల్ఫ్ ఎన్ఆర్ఐ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మృద్దేహానికి ప్రభుత్వ పరమైన అన్ని రకాల పత్రాలను సమకూర్చి, మృతదేహన్ని స్వగ్రామానికి పంపిస్తున్నామని మండల గల్ఫ్ ఎన్ఆర్ఐ సంక్షేమ సంఘం అధ్యక్షులు బండ సురేందర్ రెడ్డి తెలిపారు. సహకరించిన బండ్ల ఆంజనేయులు, హైమద్ లకు బాధిత కుటుంబం పక్షాన సురేందర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

జర్నలిస్టుకు పరామర్శ

నవతెలంగాణ-పిట్లం

మండలంలోని సీనియర్ ఉర్దూ జర్నలిస్టు ఖలీమ్ ఇటీవల పక్షవాతానికి గురికావడంతో ఆయన స్వగృహంలో శనివారం టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్ పరామర్శించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని, ఎలాంటి ఒత్తిడికి గురి కావద్దని, గుండె ధైర్యంతో ముందుకు సాగాలని భరోసా నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు , అడ్వకేట్ రామ్‌రెడ్డి, మాజీ డిసిసిబి డైరెక్టర్ చింతల సాయి రెడ్డి, నాయకులు సంగమేశ్వర్ అద్నాన్ తదితరులు పాల్గొన్నారు.

గౌతమ్‌నగర్‌లో కత్తిపోట్ల కలకలం

- యువకుడికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గౌతమ్ నగర్ లో శుక్రవారం రాత్రి సమయంలో కత్తులు దూసుకున్నారు. ఈ దాడిలో ఓ యువకుడికి తీవ్ర గాయాలు అయ్యాయి. కుటుంబ పంచాయతీ పరిష్కారం కోసం జరిగిన చర్చలు కాస్త ఘర్షణకు దారి తీశాయి. వివరాల్లోకి వెళితే.. గౌతమ్ నగర్ కు చెందిన అజీముద్దీన్ అతడి భార్య సన మధ్య ఇటీవల విభేదాలు తలెత్తాయి. అజీముద్దీన్ సోదరి సమీన్ తనయుడిని వారు దత్తత తీసుకున్నారు. దత్తత తీసుకున్న తనయుడిని తిరిగి ఇవ్వాలని లేకపోతే రూ. లక్ష ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో దత్త పుత్రుడిని సనా తిరిగి ఇచ్చేందుకు నిరాకరించింది.ఈ విషయంలో రెండు కుటుంబాల మధ్య గొడవలు జరుగుతున్నాయి. నయీమ్, అవేజ్, షాదాబ్, సనాలు కలిసి అజీముద్దీన్ నివాసానికి వెళ్లారు. ఈ విషయంలో అజీముద్దీన్ కు అతని ఇంటికి వచ్చిన ముగ్గురికి తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. సమస్య పరిష్కారం కోసం వచ్చిన ముగ్గురు తమ స్నేహితులైన అమీర్ అలియాస్ బర్సాత్ ఆమీర్, అర్మాన్ మాలిక్, ముదస్సిర్, సిరాజ్ మోహసిన్ లు అర్ధరాత్రి 12 గంటల ప్రాంతంలో అజీముద్దీన్ ఇంటికి వెళ్లారు. ఆ సమయంలో అతను ఇంట్లో లేకపోవడంతో అతడి తమ్ముడు మాజిద్ ఉండగా అవేజ్ కర్రలతో దాడి చేశాడు. బర్సాత్ ఆమెన్ తల్వార్ తీసి పొడిచాడు. ఈ ఘటనలో మాజీద్ చేతికి, కాలుకు తీవ్ర గాయాలయ్యాయి. మాజీద్ ఒక్కసారిగా కేకలు వేయడంతో అందరూ అక్కడి నుంచి పరారయ్యారు. ఈ మేరకు దాడి చేసిన వారిపై ఆరో టౌన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో బర్సాత్ అమీర్ ముదసీర్ లపై జంగల్ ఇబ్రహీం హత్య కేసులో రౌడీ షీట్ ఓపెన్ చేశారు. నిందితులు గత నెల 1న హత్యకు గురైన ఆరీఫ్ డాన్ అనుచరులుగా పోలీసులు తెలిపారు. గాయపడిన మజీద్ ను జిల్లా ప్రభుత్వాసుత్రికి తరలించారు. బాధితుడు ఫిర్యాదు మేరకు పోలీసులు తొమ్మిది మందిపై కేసు నమోదు చేసి నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు అని తెలిసింది.

తెలంగాణ వచ్చాకే తండాల రూపురేఖలు మారాయి

- ఎమ్మెల్యే జాజాల సురేందర్

నవతెలంగాణ-రాజంపేట్/గాంధారి


రాజంపేట్‌లో పట్టాలు అందజేసిన ఎమ్మెల్యే


గాంధారిలో..

తెలంగాణ వచ్చాక తండాల రూపు రేఖలు మారాయని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ పేర్కొన్నారు. మండలంలోని కొండాపూర్ గ్రామంలో, శనివారం నడిమి తండా, గుడి తండా, ఇనాంతండా, కొండాపూర్, జోగిరంగుట్ట తండా, మూడు మామిండ్ల తండా, షేర్ శంకర్ తాండా, ఎల్లారెడ్డి పల్లీ తండా, కట్టకింద తండా, ఎల్లపూర్ తండా గ్రామ పంచాయితీలకు చెందిన 411 మంది లబ్ధిదారులకు పోడు భూముల పట్టాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఉపయోగ ప్రజలకు సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయం వల్లనే పోడు భూముల పట్టాలు అందాయని పోడు భూముల పట్టాల గురించి ప్రతిసారి సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లిన వ్యక్తిని తననే అని అన్నారు. స్వాతంత్రం వచ్చి 75 ఏళ్ల అయినా బిజెపి కాంగ్రెస్ లో మాయమాటలు చెప్పి ఓటు బ్యాంకుగా గిరిజనులను ఉపయోగించుకున్నారని ఆయన అన్నారు. అనంతరం 22 కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను అర్హులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, వివిధ గ్రామాలకు సంబంధించిన లబ్దిదారులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి.. మరెక్కడా లేదు

గాంధారి : గాంధారి మండల కేంద్రంలో మండలానికి చెందిన 1338 మంది పోడు భూమి పట్టాలను లబ్ధిదారులకు ఎమ్మెల్యే జాజాల సురేందర్ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాలకు న్యాయం చేస్తున్నార రాని రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు దేశంలో మరే రాష్ట్రంలో లేవని అన్నారు. దేశంలో బిజెపి కాంగ్రెస్ పరిపాలిస్తున్న రాష్ట్రాల్లో తెలంగాణ అమలుతున్న పథకాలు ఎక్కడ లేవని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం సంక్షేమ ప్రభుత్వమని రైతులకు స్వర్ణ యుగమని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాధా బలరాం, జెడ్పిటిసి శంకర్ నాయక్,ఎం సి చైర్మన్ సత్యం రావు, గాంధారి మండల సర్పంచ్లల ఫోరం అధ్యక్షుడు గాంధారి సర్పంచ్ మమ్మాయి సంజీవ్ యాదవ్, సొసైటీ చైర్మన్ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలుంటే చెప్పండి..

- మరోజిల్లాలో కలిసిన బాబుల్‌గావ్‌ను సందర్శించిన ఎంపీపీ

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్


గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎంపీపీ

మండలంలోని బాబుల్ గావ్, హాట్యా నాయక్ తండాలో ఎంపీపీ ప్రతాప్ రెడ్డి శనివారం పర్యటించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఈ గ్రామం జుక్కల్ మండలంలోనే ఉండేదని కానీ మండలాల విభజన తర్వాత ఈ గ్రామ ప్రజలు సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల్‌లోకి వెళ్లడంతో ఒక జిల్లా మారి మరొక జిల్లాకు వెళ్లడం వల్ల అధికారుల సహకారం సరిగ్గా లేకపోవడంతో తిరిగి కామారెడ్డి జిల్లా పెద్దకొడపగల్ మండలంలోనే తమను కలపాలని ఎమ్మెల్యే హన్మంత్‌షిండేను గతంలో కలిసి తమ గోడును వెల్లబోసుకున్నట్టు తెలిపారు. దీంతో ఆయన సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి బాబుల్‌గావ్ గ్రామ పంచాయతీని పెద్దకొడప్‌గల్ మండలంలోకి చేర్చాలని దీంతో వీరికి కావాల్సిన అభివృద్ధి పనులు చేయాలని ఉద్దేశంతోటి ఈ గ్రామాన్ని సందర్శించినట్టు తెలిపారు. గ్రామంలో కానీ తండాలో కానీ ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకెళ్తే కచ్చితంగా ఆ సమస్యలను సకాలంలో పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. గ్రామంలో అన్ని రకాల అభివృద్ధిలో తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాబూల్ గ్రామస్తులు తాండవాసులు పాల్గొన్నారు.

ఘనంగా ఎంపీపీ జన్మదిన వేడుకలు


ఎంపీపీ జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

పెద్ద కొడంగల్ మండల ఎంపీపీ ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎస్సై కోన రెడ్డి ఎంపీపీకి కేక్ కట్ చేయించి శాలువాతో సన్మానించారు. సొసైటీలో చైర్మన్ హనుమంత్ రెడ్డి, శ్రీనివాస మెడికల్ లో డాక్టర్ నారాయణ, ప్రెస్ క్లబ్ సభ్యులు, వడ్లం గ్రామస్తులు, అంజనీ గ్రామస్తులు, ఎంపీపీ జన్మదిన వేడుకలను నిర్వహించారు.అనంతరం స్వీట్లు పంచి తినిపించారు

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి వైయస్సార్

నవతెలంగాణ-భిక్కనూర్


జయంతి వేడుకలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి అని కాంగ్రెస్ నాయకులు అన్నారు. శనివారం మండల కేంద్రంలో రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా ఆయన అన్ని వర్గాల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ ఎడ్ల రాజిరెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చంద్రకాంత్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు భీమ్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు దయాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుదర్శన్, జిల్లా కార్యదర్శి లింబాద్రి, తదితరులు ఉన్నారు.

పశువులకు గొంతువాపు నివారణ టీకాలు


టీకాలు వేస్తున్న పశువైద్యులు

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ మండలంలోని భవాని పేటలో గొంతువాపు జబ్బు వాపు నివారణ టీకాలు శిబిరం శనివారం నిర్వహించినట్టు మండల పశువైద్యాధికారి రవికుమార్ తెలిపారు. ముందస్తుగా సర్పంచ్ ఆకుతోట నరసమ్మ ప్రకాష్ చేతుల మీదుగా టీకాలు వేసినట్టు తెలిపారు.

పశువులు గల వారు తమ పశువులకు టీకాలు వేయించాలని సూచించారు. 285 గేదెలకు గొంతువాపు టీకాలు, 38 ఆవులకు జబ్బ వాపు టీకాలు, 25 పాడి ఎద్దులకు జబ్బ వాపు టీకాలు ఇచ్చినట్టు తెలిపారు. 85 దూడలకు నటల నివారణ మందు వేశామన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఆకుల సురేందర్ ఉప సర్పంచ్ కొలిమి కుమార్, భవానిపేట గోపాలమిత్ర ఏజాజుద్దీన్ వెటర్నరీ అసిస్టెంట్ రవి, గోపాలమిత్ర రమేష్, శివలాల్ వెంకట్ భవానిపేట గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

హెల్త్ క్యాంప్‌లో.. కార్పొరేట్ వైద్యసేవలు భేష్

నవతెలంగాణ-పిట్లం


మందులు అందజేస్తున్న డీఎస్పీ

మండలంలోని మద్దల్‌చెర్వు గ్రామంలో ఏఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారము హెల్త్ క్యాంప్ నిర్వహించడం అభినందనీయమని బాన్సువాడ డిఎస్పి జగన్నాథ్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్య పేద ప్రజలకు కార్పొరేట్ వైద్య సేవలు అందించడం ఎంతో గొప్ప విషక్షీమని అన్నారు. ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు అయ్యల సంతోష్ మానవత దృక్పథంతో ముందుకు వచ్చి సెవెన్ హిల్స్ ఆసుపత్రి వైద్యులతో రోగులకు పరీక్షలు చేయించి మందులు పంపిణీ చేయడం సామాన్య పేద ప్రజలకు లాభదాయకమన్నారు. సమాజములో పేద ప్రజలను ముందుకు కు తీసుకెళ్లడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన అన్నారు. హెల్త్ క్యాంపులో బిపి , షుగర్ , థైరాయిడ్ , జ్వరము , ఒళ్ళు నొప్పులు , శారీరక రుగ్మత పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు అభినాష్ పవర్ , మమత , రఘువీర్ , స్టాఫ్ నర్స్ మౌనిక సిబ్బంది , ఫౌండేషన్ సభ్యులు , ప్రజలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా చంద్రబాబు

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పరమళ్ళ గ్రామానికి చెందిన బద్ధ చంద్రబాబును నియమించారు. శనివారం షబ్బీర్ అలీ చేతులు మీదుగా నియామకపత్రం అందుకున్నారు. కార్యక్రమంలో పార్టీ ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ వడ్డేపల్లి సుభాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

నవతెలంగాణ-లింగంపేట్

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ లింగంపేట్ మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం ముస్తాపూర్ గ్రామంలో రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంజీవ్ రెడ్డి సర్పంచ్ మమత వివేకానంద సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహించినట్లు ఐ ఆర్ సి ఎస్ లింగంపేట్ మండల అధ్యక్షులు బొల్లు శ్రీకాంత్ తెలిపారు. యువత రక్త దానం చేయడం వలన ఇబ్బందులు కలుగుతాయనే అపోహను దూరం చేస్తూ 30 యూనిట్ల రక్తంతో పాటు 4 యూనిట్ల ప్లేటు లెట్లను ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని అంతే కాకుండా ముందుగా యువతకు ఆదర్శంగా గ్రామ సర్పంచ్ మమత, వివేకానంద, ఉపసర్పంచ్ లక్ష్మణ్ గౌడ్, సురాయిపల్లి సర్పంచ్ శేఖర్‌రెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ, ఉపాధ్యక్షుడు లక్ష్మ రెడ్డిలు రక్తదానం చేయడంతో యువత ఉత్సహంతో ముందుకు రావడంతో వారిని సర్పంచ్ అభినందించారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సభ్యులు ప్రశాంత్‌గౌడ్, భూపాల్ రెడ్డి సంపత్ గౌడ్ మహేందర్ సాయిరాం మహేష్ సునీల్ సందీప్ శంకర్, పవన్ కుమార్, కిషన్ సేట్, లక్ష్మణ్ పోచయ్య, అభినవ్, పాల్గొన్నారు.

కాంగ్రెస్ మండలాధ్యక్షుడికి సన్మానం

నవతెలంగాణ-మద్నూర్


రమేశ్‌ను సన్మానిస్తున్న షబ్బీర్‌అలీ

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా వట్నాలవార్ రమేష్ రెండో సారి ఎంపికైయ్యారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షులు కైలాష్ శ్రీనివాస్, మాజీ మంత్రి వర్యులు షబ్బీర్ అలీ, జుక్కల్ నియోజకవర్గం ఇంఛార్జ్ సౌదగర్ గంగారాం ఆధ్వర్యంలో నియామకపత్రం శనివారం అందజేసిన సన్మానించారు. వట్నాల రమేష్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి జుక్కల అసెంబ్లీ నుండి పార్టీ అభ్యర్థి గెలుపే ధ్యేయంగా కృషి చేస్తామని తెలిపారు. తనకుమరోసారి అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

బీసీ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి


నియామకపత్రం అందజేస్తున్న సాప శివరాములు

నవతెలంగాణ-భిక్కనూర్

బీసీ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సాప శివరాములు అన్నారు. శనివారం మండల కేంద్రంలో బీసీ మహిళ ఎన్నుకున్నారు. భిక్కనూర్ పట్టణ మహిళా అధ్యక్షురాలిగా నాగరాణి, ప్రధాన కార్యదర్శి భవిత, ఉపాధ్యక్షులు లలిత, గీత, పద్మ, సంగీత, సహాయ కార్యదర్శి పుష్ప, యమునా, హేమలత, అనసూయ, లక్ష్మి, వినీత లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నారాయణరావు, మండల అధ్యక్షులు నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ విద్యార్థుల ఆత్మీయ కలయిక

నవతెలంగాణ-దోమకొండ


కలిసిన ఇంటర్ పూర్వ విద్యార్థులు

దోమకొండ మండల కేంద్రంలోని 1990-91 ఇంటర్మీడియట్ బ్యాచ్కు చెందిన విద్యార్థులు శనివారం దోమకొండ పెద్దమ్మ తల్లి ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ కలయికలో కలుసుకున్నారు. త్వరలో గెట్ టుగెదర్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకోవడానికి కమి టీ వేసుకున్న ట్లు తెలిపారు. అధ్యక్షుడిగా సిద్ధి రాములుతో పాటు సభ్యులను ఎన్నుకున్నారు. ఇప్పటివరకు పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు మాత్రమే గెట్ టు గెదర్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకున్నారని ప్రస్తుతం తమ ఇంటర్మీడియట్ బ్యాచ్ నుండి గెట్ టుగెదర్ కార్యక్రమానికి ఏర్పాటు చేసుకోనున్నట్టు తెలిపారు. తిరిగి ఈ కమిటీ త్వరలో సమావేశమై గెట్ టుగెదర్ కార్యక్రమాన్ని ఆగస్టు 13న నిర్వహించుకునే ఆత్మీయ సమ్మేళనానికి కావలసిన ఏర్పాట్లను చర్చించుకొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి తమ కమిటీ ఆధ్వర్యంలో కృషి చేస్తామన్నారు.

మహాలక్ష్మి పండగకు దేవతా మూర్తులు సిద్ధం

నవతెలంగాణ-బోధన్

సాలూర మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించే గ్రామ దేవతలు మహాలక్ష్మి, పోచమ్మల పండగ నిర్వహించడానికి గ్రామస్థులు ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా నూతన దేవత మూర్తుల ఊరేగింపుకోసం కలపతో వడ్రంగులు బొమ్మలను తయారు చేయడంలో నిమగ్నమయ్యారు. శనివారం రాత్రి ఏడుగంటల నుంచి పండగ క్రతువు మొదలవుతుందని గ్రామస్తులు ప్రతి ఒకరు పాల్గొనాలని గ్రామ పోలీస్ పటేల్ వెంకట్ పటేల్ కోరారు. 40 సంవత్సరాల తర్వాత నిర్వహించే ఈ పండగను పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

రూ.2 లక్షల ఎల్వోసీ అందజేస్తున్న మంత్రి

నవతెలంగాణ-ముప్కాల్

మండలంలోని వేంపల్లి గ్రామానికి చెందిన ఎస్. తనుశ్రీ కిడ్నీ సంబంధిత (బాధితురాలు) అనారోగ్యంతో గత కొంతకాలంగా బాధపడుతున్న విషయాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి దష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంలో కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న అమ్మాయి తనుశ్రీకి మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి భరోసా కల్పించారు. హైదరాబాద్‌లోని నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స కొరకు రూ.2 లక్షల ఎల్వోసీని మంజూరు చేయించారు. ఈ ఎల్వోసీ కాపీని కుటుంబ సభ్యులకు మంత్రి అందజేశారు. కార్యక్రమంలో వేంపల్లి సొసైటీ ఛైర్మన్ జక్క రాజేశ్వర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఆశాలకు ఫిక్స్‌డ్ వేతనాలు ఇవ్వకుండా వెట్టిచాకిరీ

- **అత్యధిక వేతనాలు ఇస్తున్నట్టు చెప్పిన హరీశ్‌రావు వ్యాఖ్యలను ఖండిస్తున్నాం : సీఐటీయూ**

నవతెలంగాణ-కంఠేశ్వర్



సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు నాయకురాలు నూర్జహాన్

ఆశ వర్కర్ల పైన మంత్రి హరీష్ రావు మాట్లాడిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మండిపడ్డారు. శనివారం నిజామాబాద్ జిల్లా సిఐటియు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ.. హైదరాబాద్ శిల్పకళా వేదికలో జీహెచ్ఎంసి లో కొత్తగా ఆశ వర్కర్లకు నియామక పత్రాలను అందజేస్తూ దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలోనే ఆశాలకు అత్యధిక పారితోషికాలను చెల్లిస్తున్నామని హరీష్ రావు గారు అన్న వ్యాఖ్యలను తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు కమిటీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. తెలంగాణ ఏర్పడి 10 సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ తెలంగాణలోని ఆశావర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయం చేయకుండా అనేక రకాల ఇబ్బందులకు రాష్ట్ర పభుత్వం గురి చేస్తుందని తెలిపారు. పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మన తెలంగాణ కంటే ఎక్కువ రూ. 10వేలు ఫిక్స్‌డ్ వేతనాన్ని అనేక సంవత్సరాల నుండి అమలు చేస్తుందన్నారు. హర్యానా రాష్ట్రంలో 12 వేల రూపాయల పారితోషకాలు అక్కడ ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. ఇంకా అనేక రాష్ట్రాల్లో ఏఎన్ఎం నియామకాల్లో ఆశాలకు అవకాశం కల్పిస్తున్నారని అన్నారు. చాలా రాష్ట్రాలలో ఆశ వర్కర్లకు సైకిళ్ళు కూడా ఇచ్చారని, ఇంకా అనేక సౌకర్యాలు అనేక రాష్ట్రాల్లో దేశవ్యాప్తంగా అక్కడి ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయని తెలిపారు. కానీ తెలంగాణలో ఇన్ని సంవత్సరాలు గడిచినా ఆశ వర్కర్లు రాసే 32 రకాల రిజిస్టర్స్ ను ఇప్పటివరకు ప్రభుత్వం అందించలేదని, పీఆర్సి పెంచిన ఏరియర్స్ ఏడు నెలల అమౌంట్ ఇప్పటివరకు చెల్లించలేదని అన్నారు. ప్రయాణ చార్జీలు కూడా చెల్లించడం లేదని, కరోనా రిస్కు అలవెన్స్ కేంద్రం ఇచ్చిన వేతనాలు 16 నెలల బకాయిలు ఒక్కొక్క ఆశ వర్కర్ కు 16 వేల రూపాయలు ఇప్పటివరకు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం తన జేబులో వేసుకుందని తెలిపారు. పనిచేయని సెల్ ఫోన్స్ ఇచ్చి నిరంతరం ఆన్లైన్ పనిచేయాలని ఒత్తిడి చేస్తుందని, బెదిరించి బలవంతంగా ఆశాలతో తెమడ డబ్బాలు మోయిస్తుందని అన్నారు. ఈమధ్య ప్రతినెల పారితోషికాలు కూడా ప్రభుత్వం చెల్లించడం లేదని, మొబైల్ శిక్షణ కోసం ఒక్కొక్క ఆశావర్కర్కు రూ .50వేలు ఖర్చు పెడతామని చెప్తున్న ప్రభుత్వం దీనికంటే ముందు ఆశా వర్కర్లకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రూ.18వేలు ఫిక్స్ వేతనం నిర్ణయించాలని, పెండింగ్ బిల్లులు చెల్లించాలని, పనిభారం తగ్గించాలని, 5జి టెక్నాలజీ మొబైల్‌ను అందించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని ఆశా యూనియన్ జిల్లా కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా కోశాధికారి రేణుక, జిల్లా నాయకులు జయ, అనిత, అంబిక, రేణుక పాల్గొన్నారు.

నోట్ పుస్తకాలు పంపిణీ

నవతెలంగాణ-బోధన్


నోట్‌పుస్తకాలు పంపిణీ చేస్తూ..

బోధన్ పట్టణ సీఐ ప్రేమ్‌కుమార్ తన కూతురు సుకన్య జన్మదినం సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల రాకాసిపేట (జేసీ)లో విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి విద్యార్థులకు స్వీట్లు పంపిణి చేశారు. కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ నవీన్, ఏఎస్ఐ గంగాప్రసాద్, ఉపాధ్యాయులు నగేష్ బాబు, ఖైరాన్, రాజేశ్వర శర్మ, వెంకట్, రాజేశ్వర్, వీరప్ప, తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులపై బెదిరింపులు మానుకోవాలి

- **తెలంగాణ జీపీ కార్మికుల రాష్ట్ర జేఏసీ కన్వీనర్ దాసు**


ఆర్మూర్‌లో సమ్మెలో కూర్చున్న జీపీ కార్మికులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

జీపీ ఉద్యోగ, కార్మికులపై ప్రభుత్వ ఒత్తిడి బెదిరింపులు మానుకోవాలని గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమ్మెను మరింత తీవ్రతరం చేస్తామని తెలంగాణ పంచాయతీ కార్మికుల రాష్ట్ర జేఏసీ కన్వీనర్ దాసు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం కార్మికులను సమ్మె విరమించాలని బెదిరింపులకు పాల్పడం సరికాదని తెలిపారు. మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె శనివారం మూడవ రోజుకు చేరుకుంది ఈసందర్భంగా దాసు మాట్లాడుతూ..రాష్ట్రంలో 12,769 పంచాయతీల్లో పనిచేస్తున్న 50వేలమంది కార్మికులకు వేతనాలు పెంచి పర్మినెంట్ చేయాలని, ప్రమాద బీమా 10 లక్షలు కట్టాలని, కార్మికులందరికీ పిఎఫ్ ,ఈఎస్ఐ చట్టాలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నరేంద్ర మోడీ సవరిస్తూ నాలుగు లేబర్ కోడ్‌లు తెచ్చిందని తెలంగాణ రాష్ట్రంలో అమలు సాధ్యం కాదని, ఉద్యోగ కార్మికులను బానిసలుగా మార్చలేమని ఎనిమిది గంటల పని విధానమే కొనసాగించాలని రాష్ట్ర శాసనసభలో తీర్మానం చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కారోబార్లకు పదోన్నతి కల్పించాలని, పంచాయతీ కార్మికులు, పేదలు, దళితులు ఐనందున వారికి ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్రూంలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఆయన కోరారు. జేఏసీ మండల కార్యదర్శి ఐఎఫ్టియు నాయకులు భానుచందర్ మాట్లాడుతూ, చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న మా కార్మికుల కన్నీటి ఘోష ప్రభుత్వానికి అర్థం కావట్లేదా..? అని ప్రశ్నించారు. జీవో 51 రద్దుచేసి, ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన కోరారు. పెరుగుతున్న ధరలను దష్టిలో పెట్టుకొని జేఏసీ పెట్టిన డిమాండ్స్‌ను పరిష్కరించాలని, ఎమ్మెల్యేలు కేసీఆర్‌తో మాట్లాడి సమస్య పరిష్కారానికి కషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జెఏసి నాయకులు సంతోష్, సొప్పురి గంగాధర్, బండి సాయన్న, సర్వర్ లక్ష్మి, గున్నవా, భోజమ్మ నాగమణి, శ్రీనివాసరెడ్డి, సుభాష్, యూసుఫ్, తులసీదాస్, శ్రీకాంత్, గోవర్ధన్, రాజన్న మండలంలోని పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

ఆర్మూర్: ఎంపీడీవో కార్యాలయం చేపట్టిన సమ్మెలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి సూర్య శివాజీ, సిఐటియు మండల కన్వీనర్ కూతాడి ఎల్లయ్య మాట్లాడుతూ అకాల మరణం చెందిన జీపీ కార్మికులకు 30 వేల రూపాయలు అంత్యక్రియల ఖర్చులకు ఇవ్వాలని, 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం స్వచ్ఛభారత్ పేరుతో ఒకరోజు పీఎం, ఎంపీలు మినిస్టర్లు అందరు కలిసి చీపుట్లు పడుకొని చీపుర్లు బట్టి ఊడ్చి ఫోటోలకు ఫోజులిచ్చి వేలకోట్ల రూపాయల ప్రజాధనాన్ని కటౌట్ల పేరుతో దుర్వినియోగం చేశాని అన్నారు. బిజెపి ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ సంస్థలన్నీటిని ప్రవేట్ పరం చేస్తూ ఆదాని, ఆంబానికి ధారాదత్త చేసిందన్నారు. పోరాటం ద్వారా 29 కార్మిక చట్టాలను సాధించుకున్నారని, కేంద్ర ప్రభుత్వము వాటిని నాలుగు కోడ్లుగా విభజించి కార్మికుల హక్కులను కాలరాస్తుందని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్మికులతో చర్చలు జరిపి జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచాలని, స్వీపర్లకు 15వేల 600 రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పద్మారావు, ఆలూరు పోశెట్టి, ఇస్సపల్లి కార్మికులు పాల్గొన్నారు.

ఎడపల్లి: అధికారులు బెదిరింపులకు నిరసనగా పంచాయతీ కార్మికులు సమ్మెలో భాగంగా మండల కేంద్రంలో ప్రధాన వీధుల్లో పాదయాత్ర నిర్వహించారు. సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని, 17 డిమాండ్ల సమస్యల మీద ఈ సమ్మె కొనసాగుతుందని తెలిపారు. ర్యాలీలో జేఏసీ జిల్లా చైర్మన్ జంగం గంగాధర్, ఐఎఫ్‌టీయూ జిల్లా కోశాధికారి మల్లేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఏశాల గంగాధర్, కారోబార్ల సంఘం మండల అధ్యక్షుడు రాజు, మండల జేఏసీ నాయకులు రైమత్, కుంట సంతోష్, గరిగిండ్ల శ్రీనివాస్, భూమవ్వ పద్మ, లక్ష్మి శ్రీను. వండరి, రాజు తదితరులు పాల్గొన్నారు.



ఎడపల్లి: ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు, కార్మికులు

బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని పలువురికి ఆర్థిక సహాయాన్ని పైడి రాకేష్ రెడ్డి ఫౌండేషన్ అధ్వర్యంలో ఫౌండేషన్ డైరెక్టర్ సుచరిత రెడ్డి ఆర్థిక సహాయాన్ని శనివారం అందజేశారు. మండలంలోని అమ్రద్ గ్రామానికి చెందిన కొంతం గంగాధర్ రోడ్డు ప్రమాదంలో మతి చెందడంతో భార్య సుమలతకు రూ.10 వేల రూపాయలు అందజేశారు. మాక్లూర్ గ్రామంలోని పల్లె గంగాధర్ కొంత కాలంగా అనారోగ్యంతో మంచానికే పరిమితం అవ్వడంతో వారిని పరామర్శించి, వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. వారి పిల్లల చదువుకు అవసరమైన సహాయం అందిస్తామని ఆమె భరోసా ఇచ్చారు. గ్రామంలో ఎవరైనా నిరుపేద విద్యార్థులు ఉంటే వారికి ఫౌండేషన్ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో మోహన్, రమేష్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

పాత టీడీపీ క్యాడెర్ నావెంటే : అరికెల

నవతెలంగాణ-ధర్పల్లి

మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి గతంలో టిడిపి పార్టీలో అనేక సంవత్సరాలు అనేక పదవులు పొందిన విషయం తెలిసిందే. కొంతకాలం బిఆర్ఎస్ పార్టీలో చేరి ఎమ్మెల్సీగా కొనసాగి అనంతరము మొన్న ఖమ్మంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభలో రాహుల్ సమక్షంలో పార్టీలో చేరారు. దీంతో రూరల్‌నియోజక వర్గంలోని పాత క్యాడర్‌ను తమ వైపు తిప్పుకునే ప్రయత్నం జోరుగా సాగుతుంది. ఇందులో భాగంగానే గత నెల ధర్పల్లి మండల కేంద్రానికి చెందిన అప్పటి సీనియర్ టిడిపి కార్యకర్తలను హైదరాబాద్‌కు పిలిపించుకొని మాట్లాడినట్లు కొన్ని రోజులుగా పినిపిస్తున్న టాక్. దీనికి బలం చేకూర్చేలాగా శనివారం అరికెల వచ్చిన సందర్భంగా కొన్ని ముఖాలు దర్శనమిచ్చాయి. దీన్ని దృష్టిలో ఉంచుకొని, పాత క్యాడర్ విషయంపై అరికెలకు నవతెలంగాణ ప్రతినిధి అడుగా స్పందించిన అయన తప్పకుండ మాతోనే వస్తారు.., అందులో బంజారా నాయకుడైన లాల్ సింగ్ ఒక్కరు ధైర్యం చేసి మందుకు వచ్చారు, త్వరలో అందరూ వస్తారని సమాధానం ఇచ్చారు. ఎన్నికలు సమీపిస్తున్న సమయాన్ని చూసి మరెవరెవరు వస్తారో వేచి చూడాలి మరి.

పుస్తక పఠనంపై తల్లిదండ్రులకు అవగాహన


లిల్లీపుట్ పాఠశాలలో తల్లిదండ్రులకు పుస్తక పఠనం పై అవగాహన

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని లిల్లీపుట్ పాఠశాలలో వన్ లెర్న్ డైరెక్టర్ ఎస్ రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో పాఠశాల కరెస్పాండెంట్ తల్లిదండ్రులకు శనివారం పుస్తక పఠనంపై అవగాహన కల్పించారు. చిన్నపిల్లలకు ఇంటిదగ్గర విద్యాభ్యాసం చేయించడం, క్రమశిక్షణ వారికి రాసే పద్ధతి, చదివే పద్ధతి తల్లిదండ్రులుగా ఎలా నేర్పించాలో వారికి క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల కరెస్పాండెంట్ రామకష్ణ మాట్లాడుతూ.. చిన్న పిల్లల్ని గారబంగా పెంచుతూ వారికి మొబైల్ ఇవ్వడం సరికాదని, వారికి డ్రాయింగ్ వేయిస్తూ చిన్న చిన్న పనులు చెబుతూ కథలు నేర్పిస్తూ వారిని పెంచాలని వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దాసు పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని జిరాయత్ నగర్‌కు చెందిన జెస్సు రష్మిక అనారోగ్యంతో ఉండడంతో రూ. లక్ష 25 వేల ఎల్‌ఓసిని ఎమ్మెల్యే పీయూసి చైర్మన్ జీవన్‌రెడ్డి అందజేశారు. హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో శనివారం ఎమ్మెల్యే ఎల్‌ఓసిని అందజేశారు. హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో రష్మిక చికిత్స పొందుతోంది. ఎమ్మెల్యే రష్మిక తండ్రి రవి, కుటుంబ సభ్యులు కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఖాందేష్ శ్రీనివాస్, దేగాం ఎంపీటీసీ సభ్యురాలు అనూష, శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల కొరతను తీర్చాలి

- **డీఈవోకు వినతి**


వినతి పత్రని అందజేస్తున్న గ్రామస్తులు

నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రమైన రెంజల్ ప్రాథమిక పాఠశాలలో ఉర్దూ మీడియం ఐదవ తరగతి వరకు కొనసాగుతుండగా కేవలం ఇద్దరు ఉపాధ్యాయులను మాత్రమే ఏర్పాటు చేయడం శోచనీయమని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. పాఠశాలలో 33మంది విద్యార్థులు చదువుతుండగా కేవలం ఇద్దరు ఉపాధ్యాయులు నజీమ్ హైమద్, రిజ్వాన్ ఇంగ్లీష్ గణితం బోధన చేస్తూ విద్యార్థులను తీర్చిదిద్దే సమయంలో ఒకరిని మండల విద్యాశాఖ అధికారి డిప్యూటేషన్‌పై కందకుర్తికి మార్చడంతో విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిందని వారన్నారు. నదీమ్ హైమద్ తెలుగు మీడియంలో సైతం ఆంగ్లం బోధిస్తున్నారని, అలాంటి వ్యక్తిని డిప్యూటేషన్ చేయడం నిలిపివేయాలని వారు కోరారు. కార్యక్రమంలో ముషీరత్ ఉజ్ జామా, జామా మసీద్ కమిటీ అధ్యక్షులు, అన్వర్ ఎంఐఎం అధ్యక్షుడు, సయ్యద్ సల్మాన్, సయ్యద్ షబ్బీర్, ఆవైస్ రజాఖాన్, సయ్యద్ సర్దార్, సయ్యద్ అఖిబ్, ఐయాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

టీకా లబ్ధిదారులను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

- **జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుదర్శనం**

నవతెలంగాణ-డిచ్‌పల్లి


సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ సుదర్శనం

టీకా లబ్ధిదారులను ఆన్‌లైన్‌లో 7.1 వర్షన్‌లో నమోదు చేసే విధంగా వైద్య ఆరోగ్య సిబ్బంది చుడాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుదర్శనం అన్నారు. శనివారం మండలంలోని బర్దిపూర్ వైద్య ఆరోగ్య ఉప కేంద్రం, అమృతాపూర్ గ్రామంలోని ఉప కేంద్రాలను ఆయన సందర్శించారు. గ్రామ పంచాయతీలో జరుగుతున్న జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని అయన పరిశీలించారు. టీకాలు నిల్వ చేసే శీతలీకరణ పద్ధతులను వైద్య సిబ్బందికి వివరించారు. టీకా మందులపై తేదీని, సమయాన్ని వేసిన విషయాన్ని గమనించి సిబ్బందిని అభినందించారు. ప్రతి ఒక్క టీకా లబ్దిదారులను ఆన్లైన్లో 7.1 వర్షన్లో నమోదు చేసే విధంగా చూడాలని ఆదేశించారు. ప్రతి ఒక్క ఆశా కార్యకర్తల డ్యూ లిస్టును ఆయన పరిశీలించారు. ఉప కేంద్రంలో జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం జరిగే రోజు కంటే ముందే డ్యూలిస్టును తయారు చేసుకోవాలని, ప్రతి ఒక్కరికి సరైన సమాచారం అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. గ్రామంలోని గర్భిణీ స్త్రీలు, బాలింతల రిజిస్టర్‌ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయనవెంట సిసి పిల్లమారి మధుకర్ ఉన్నారు. కార్యక్రమంలో ఇందల్‌వాయి ప్రభుత్వ ఆసుపత్రి ఆరోగ్య విస్తరణ అధికారి యెనుగందుల శంకర్, ఆరోగ్య కార్యకర్త అనంత శీబారాణి, అంగన్వాడి టీచర్ రజిత, ఆశా కార్యకర్తలు రేణుక, ఇందిరా, రుక్సానా, సరిత, నిశాంతి, స్వప్న పాల్గొన్నారు.

బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి

- **ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టాలి**
- **బీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు**
- **మాడవేడి వినోద్ కుమార్**

నవతెలంగాణ-కంఠేశ్వర్


బిసి ఉద్యోగుల సమస్య గురించి మాట్లాడుతున్న మాడవేడి వినోద్ కుమార్

బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని, ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు వెంటనే చేపట్టాలని బీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్ డిమాండ్ చేశారు.ఒ శనివారం జిల్లా కేంద్రంలోని కేర్ డిగ్రీ కళాశాలలో జరిగిన బిసి ఉపాధ్యాయ సంఘం సమావేశంలో జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయులకు ఏడు సంవత్సరాలుగా పదోన్నతులు లేవని, ఐదు సంవత్సరాలుగా బదిలీలులేక ఉపాధ్యాయుల కొరతతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. వెంటనే ప్రభుత్వం కోర్టులో వేసిన కేసుల పరిష్కారానికి చొరవ తీసుకుని ఉపాధ్యాయుల పదోన్నతులు బదిలీలు చేపట్టాలన్నారు. బిసి ఉద్యోగులకు పదోన్నతులలో రిజర్వేషన్లు కల్పించాలని, కేంద్రప్రభుత్వం చేపట్టే జనగణనలో బీసీ గణనను చేపట్టాలన్నారు. 30జూన్2023తో రాష్ట్రంలో మొదటి పిఆర్సీ గడువు ముగిసినందున, వెంటనే రెండవ పిఆర్‌సి కమిషన్ ఏర్పాటు చేయాలన్నారు. పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. డిఎస్సీ 2003 ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వ మెమో 57 ఆధారంగా పాత పెన్షన్ విధానాన్ని వర్తింపచేస్తూ, సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ గోపాలకృష్ణ, అసోసియేటడ్ అధ్యక్షులు ఎ మోహన్, గౌరవ అధ్యక్షులు కొట్టూరు రమేష్, కోశాధికారి డి రాజు, ఉపాధ్యక్షులు మహేందర్, ఆర్మూర్ మండలం బిసిటియు అధ్యక్షులు రమేష్, డిచ్ పల్లి మండలం బిసిటియు అధ్యక్షులు కొట్టాల రామకృష్ణ, మాక్లూర్ మండల బిసిటియు అధ్యక్షులు గంగోనె సంజీవ్, గౌరవ సలహా దారులు రమణ స్వామి, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

యాంటీ లార్వాపై సర్వే

నవతెంగాణ-ఎడపల్లి


సర్వేలు నిర్వహిస్తున్న ఆశవర్కర్‌లు

మండలంలోని బాపునగర్, జాన్కంపేట్, ఠాణాకలాన్, ఏఆర్పిక్యాంప్ తదితర గ్రామాలలో ఏఎన్ఎంలు, ఆశలు శనివారం ఇంటింటికి తిరుగుతూ యాంటీ లార్వా సర్వేను నిర్వహించారు. ఈసందర్భంగా వైద్య అధికారి. రాజ్ కుమార్ మాట్లాడుతూ.... డెంగ్యూ మలేరియా లార్వా సర్వే నిర్వహించాలనే కలెక్టర్ ఆదేశాలతో ప్రతి గ్రామంలో ఇంటింటికి వెళ్లి లార్వా సర్వేను నిర్వహిస్తున్నామన్నారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని దోమల నివారణకు సహకరించాలని అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. అలాగే ప్రతి ఒక్కరు దోమతెరలను వాడాలని సూచించారు. కార్యక్రమంలో ఎమ్ఎల్ హెచ్. శైలజ, ఏఎన్ఎంలు రేఖ, సుజాత, ఆశవర్కర్ రంగమ్మ సుజాత, అంగన్వాడి టీచర్ లలిత, తదితరులుఉన్నారు.

బీఆర్ఎస్ ప్రభుతానిది సవతి తల్లి ప్రేమ

- **ఎన్నికల్లో బీసీలను వాడుకుంటోంది : బీసీ విద్యార్థి సంఘం**

నవతెలంగాణ-కంఠేశ్వర్

బీఆర్ఎస్ ప్రభుతానిది సవతి తల్లి ప్రేమఅని, ఎన్నికల్లో బీసీలను వాడుకుంటోందని జాతీయ బీసీ విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు నవాతే ప్రతాప్ అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌లో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నవాతే ప్రతాప్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో 50శాతం ఉన్న బీసీలకు సంక్షేమ పథకాలు అందకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం సవతి తల్లి ప్రేమను చూపిస్తూ ఎన్నికల్లో బీసీలను వాడుకోవడం లాంటి కార్యకలాపాలకు పాల్పడుతుందని అన్నారు. బీసీ అన్ని కులాలకు బీసీ బంధును ప్రవేశపెట్టి బీసీ సబ్‌ప్లాన్‌కు 2వేలకోట్ల నిధులను మంజూరు చెయ్యాలన్నారు. రాబోయే ఎన్నికల్లో రాజ్యాధికార దిశగా ప్రతి ఒక్క బీసీ ముద్దుబిడ్డ ఐక్యత చాటి బీసీలను గెలిపించుకోవాలని బీసీలను కోరారు. కార్యక్రమంలో నాయకులు గంగోని రమేష్ సంతోష్ వెంకట్ పరమేష్ చిన్న అజయ్ ప్రసాద్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

11న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుని రాక

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఈ నెల 11న మంగళవారం నిజామాబాద్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం సర్వ సభ్య సమావేశానికి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ వస్తున్నారని జిల్లా అధ్యక్షులు నరాల సుధాకర్ తెలిపారు. ఈ సమావేశానికి అన్ని బీసీ కులాల నాయకులు ప్రతినిధులు హాజరు కావాలని కోరారు. బీసీ కులాల సర్వ సభ్య సమావేశం మంగళవారం స్థానిక కేర్ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్నామని తెలిపారు. సమావేశంలో పాల్గొని ప్రతి బీసీ కుల సంఘం వారు తమ తమ సమస్యలను డిమాండ్లను జాజుల శ్రీనివాస్‌తో విన్నవించుకోవాలని అన్నారు. జాజుల శ్రీనివాస్ నిజామాబాద్ కు రానున్న సందర్భంలో సన్నాహక సమావేశాన్ని కేర్ డిగ్రీ కళాశాలలో శనివారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నరాల సుధాకర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బుస్స ఆంజనేయులు, మాడవేడి వినోద్ కుమార్, దర్శనం దేవేందర్, కొయ్యాడ శంకర్, లక్ష్మణ్ గౌడ్, పూల్గం మోహన్, రామకృష్ణ, సంజీవ్, గోపాలకృష్ణ ,రమణ స్వామి, రమేష్, బాలన్న అనిల్, గోపి, గంగాధర్, మానిక్ రాజు, లక్ష్మీనారాయణ రాజు, సాయిలు, తోట మహేష్, తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల్లోని సమస్యలను పరిష్కరించాలి

- **ఎస్ఎఫ్ఐ**

నవతెలంగాణ-కంఠేశ్వర్


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నగరంలో ఉన్న ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నగర కమిటీ అధ్వర్యంలో నిజామాబాద్ నగరంలో ఉన్న ప్రభుత్వ విద్యాసంస్థల్లో సమస్యలను పరిష్కరించాలని మేయర్ క్యాంప్ కార్యాలయంలో నగర మేయర్ దండు నీతూ కిరణ్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి మహేష్ మాట్లాడుతూ.. నిజామాబాద్ నగరంలో ప్రభుత్వ పాఠశాలలు సమస్యలకు నిలయంగా మారుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యాడని అన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో దుబ్బ హై స్కూల్, మోడ్రన్ హై స్కూల్, దారుగల్లి హైస్కూల్‌లో మంచి నీటి సౌకర్యం కూడా లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. మన ఊరు - మన బడి పథకం పనులు కూడా నత్త నడకన సాగుతున్నాయని తెలిపారు. ఒక రోజు కురిసిన వర్షానికి దుబ్బ, శంకర్ భవన్ స్కూల్ నందు వర్షం నీరు నిలువ అయ్యి , విద్యార్థులకు నడవడం కూడా ఇబ్బంది అయ్యిందని తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం నగర మేయర్ ప్రత్యేకదృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. మేయర్ సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారని తెలిపారు. కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు గణేష్ నగర నాయకులు సాయి, బాబురావు, నితిన్, విద్యార్థులు పాల్గొన్నారు.